క్లుప్తంగా

పీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలని వినతి



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చడంతో పాటు ఆసుపత్రిలో శవ పరీక్ష కేంద్రాన్ని కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

యోగాతో మానసిక ప్రశాంతత



యోగాసనం వేసిన రాంనగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

భువనగిరి : యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడెం రాజశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని రాంనగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ గునుగుంట్ల శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు చింతకింది కృష్ణమూర్తి, సభ్యులు చామల వెంకటనారాయణరెడ్డి,మల్లీకార్జునచారి, పడాల భాస్కర్,యాదగిరి, ఉపేందర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, రవీందర్, యాదగిరి, ఇస్తారి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగా గురువు పాలకూర్ల పాండు అన్నారు. పట్టణ కేంద్రంలోని విద్యానగర్‌కాలనీలో సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముటుకుల్లోజు నీరజ, పోలోజు శ్రీలత, చింతల రజిత, వనం మమత, ధనలక్ష్మి, ఊడుగు కల్పన, పద్మ, వెంకటమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బీబీనగర్: మండలంలోని గుర్రాలదండి, జంపల్లి, మాదారం, రావిపహాడ్, ముగ్దుంపల్లి, గొల్లగూడెం, భట్టుగూడెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ మనోహర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రాలదండి సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య అన్నారు. గురువారం తెలంగాణ మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు పసుపుల బుచ్చమ్మ , వసంత, వరమ్మ, లక్ష్మీ, లలిత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

గుండాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ దేవిక, డాక్టర్ హైమావతి, ఎండీ ఖలీల్, రాములు పాల్గొన్నారు.

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఆత్మకూరు(ఎం): విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎం.పద్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవి విద్యార్థులకు నోట్ , పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది స్వరూప, సంధ్యారాణి, జావెద్‌సుల్తానా, అంజుమర, సరిత, మహేశ్వరి, రజిత పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గ్రామానికి చెందిన నక్కిర్త కనకరాజు గురువారం నోట బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు నాయకులు వగల భిక్షపతి, ధర్మారెడ్డి, రాజు, సిద్దులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మైలారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం బండ బాబురావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు డాక్టర్ సిరి వెన్నెల, రేవంత్ కుమార్‌లు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరివెన్నెల, మాజీ సర్పంచ్ బండ వెంకటేష్, అశోక్, శ్యామల్ రెడ్డి, గిరి ప్రసాద్, మహేష్, బాబు, సుల్తాన, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

- డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని



బొమ్మలరామారం : ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని



భువనగిరి రూరల్ : బస్వాపురంలో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల



ఆలేరు పట్టణంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య



భూదాన్‌పోచంపల్లి : ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

బొమ్మలరామారం : నులిపురుగుల నివారణతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని కేజీబీవీ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీటీసీ యాదమ్మ, వైద్యాధికారి డాక్టర్ సుమలత, ఆయుష్ డాక్టర్ క్రాంతి కుమార్, సీహెచ్‌వో మురళీధర్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ జనార్దన్, ఫార్మసిస్ట్ శంకర్, ఏఎస్ఎం షకీరా పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో గురువారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, అనంతారం గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌లు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి యామిని, డాక్టర్ విజయదుర్గ, ప్రధానోపాధ్యాయులు కష్టవేణి, లింగయ్య, ఏఎస్ఎం విజయ, మహమూన, అంగన్‌వాడి టీచర్లు సాహిన్‌బేగం, ఎంపిటిసి గునుగుంట్ల కల్పన, సామల వెంకటేశం, ఉడుత ఆంజనేయులు, కంచి లలిత మల్లయ్య, బొక్క కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు పట్టణంలోని ఆర్‌పీఆర్‌పీ, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ సునీత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : నులిపురుగుల నివారణలో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీపీ పూస బాలమణిఅ అన్నారు. గురువారం ఇంద్రపాలనగరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్వినికుమార్, ఎంపీటీసీలు బడుగు రమేష్, గాదె పారిజాత, హెచ్ఈఓ గోపాల్, సూపర్‌వైజర్లు అండాలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణకు మందుల పంపిణీ

మోటకొండూర్: మండలవ్యాప్తంగా గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ శాంతిలాల్, విజయ్, జయంత్, ప్రవీణ్, నర్సయ్య, కృష్ణారెడ్డి, సుగుణ, ధనమ్మ, మమత, సునీత, యాకయ్య, సందీప్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి, ఎంపీడీఓ దేవిక, ఎస్ఓ విజయలక్ష్మి, ఏఎస్ఎం స్వర్ణలత, ఎం.డి.ఖలీల్, రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి విలియం కేరి, ప్రధానోపాధ్యాయుడు కె. మహదేవరెడ్డి, సిబ్బంది సాంబులమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మండల వైద్యాధికారి హేమంత్‌కుమార్, డాక్టర్ అమరావతి, ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, సీహెచ్‌వో దేవకి, వైద్య సిబ్బంది రాములమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకు ని పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, మండల వైద్యాధికారిణి శ్రీవాణి, లక్ష్మ ణ్‌బాబు, లత తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ఏదుళ్లగూడెం వద్ద ఎత్తిపోతల పథకం మోటార్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏదుళ్లగూడెం వద్ద శ్రీ వేంకటేశ్వర ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం మండలంలోని ఏదుళ్లగూడెంలో చౌటుప్పల్ లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.5 లక్షల 36 వేల విలువగల వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ధర్మారెడ్డిపల్లె కాల్వ ద్వారా గొల్లెపెల్లి లోగల రామసముద్రం చెరువును నింపాలని ఆయకట్టు రైతులు ఆయనను కోరగా వెంటనే స్పందించిన ఆయన నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి కాల్వను పరిశీలించారు. చెరువు నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మల్లెపెల్లి బీటీ రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఈ గోపాల్, డీ ఈ శాంతి, ఏఈ అర్జున్, ప్రత్యేక అధికారి దివ్యా, వాకిటి అనంత రెడ్డి, గూడూరు వెంకట్ రెడ్డి, గూడూరు శివకాంత్ రెడ్డి, కందాల రామకృష్ణా రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, గరిసె రవి, పలుసం సతీష్ , సంజీవ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, బోధపట్ల జాన్ రెడ్డి, కొలను వెంకట్ రెడ్డి, ఏనుగు దాన్ రెడ్డి, కొలను ప్రతాప రెడ్డి, గూడూరు యాదిరెడ్డి, దివీస్ అధికారి సాయి కృష్ణ పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా ఉండాలి



ఈజీఎస్ ఉద్యోగులతో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్

రామన్నపేట : ఉపాధిహామీ పనుల రికార్డులు పక్కాగా నిర్వహించాలని అడిషనల్ డీఆర్‌డీఓ గుర్రం సురేష్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ రికార్డులను గురువారం ఆయన పరిశీలించారు. ఉపాధిహామీ పనులను పరిశీలించేందుకు జూలై మొదటి వారంలో కేంద్రం బృందం జిల్లాకు రానున్నట్లు తెలిపారు. గుడ్ గవర్నెన్స్ పారామీటర్స్, ఏడు రకాల రిజిష్టర్లు, వర్క్‌సైట్ బోర్డులను కేంద్ర ప్రతినిధులు పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ఏపీఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, సీఓలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్య తీసుకోవాలి

చౌటుప్పల్ : నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఎస్ఎస్‌యూఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవనంలో గురువారం జరిగిన ఎస్ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డొనేషన్ల పేరిట దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, దుస్తులు, టై, బెల్టులు, షూ, విక్రయాలు నిర్వహిస్తూ కొత్త దందాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డొనేషన్ల వసూళ్లు, పుస్తకాల విక్రయాల దందాలను అరికట్టాలని అధికారులను కోరారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న, తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలల యాజమాన్యాలు తమ తీరును మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్, శ్రీధర్, శ్రావణ్, ముజాహిద్, అజయ్, సాయికుమార్, మధు, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేదీప్య హైస్కూల్ ఎదుట ధర్నా..

భువనగిరి : అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న పట్టణంలోని దేదీప్య హైస్కూల్ ఎదుట గురువారం ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు అక్కడికి వచ్చి పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎండీ మసూద్, సన్నీ, అసద్, కార్తీక్, వరుణ్, ఫిరోజ్, కౌశిక్ పాల్గొన్నారు.

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

భువనగిరి : విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో అక్రమంగా నోటు బుక్స్, యూనిఫాం, టై, బెల్ట్ అమ్మడాన్ని నిరసిస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాఠశాలకు చేరుకుని నోటుబుక్స్ ఉన్న గదిని సీజ్ చేశారు. కార్యక్రమంలో ఈర్ల రాహుల్, నేహల్, భవానీ, శంకర్, జగన్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



ఆత్మకూరు(ఎం) : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): పీఎం కిసాన్ యోజన 17వ విడత నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ రైతుల కష్టాలు చూసి నరేంద్ర మోదీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలందరు మోదీకి జేజేలు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అంబోజు ఆంజనేయులు, నాయకులు బండారు సత్యనారాయణ, పైళ్ల ప్రశాంత్, పరకాల రాంబాబు, స్వామి, బోడ స్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పీఎం కిసాన్ యోజన నగదు రైతుల ఖాతాల జమ చేయడంతో పాటు పలు పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాగినేనిపల్లి ఎంపీటీసీ సభ్యులు ఫక్కీరు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, నాయకులు నవీన్, గణేష్, మధు, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : కేంద్రం ప్రభుత్వం వరితో పాటు పలు పంటకు మద్దతు ధర పెంచడం హర్షనీయమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆత్మకూరు(ఎం) : ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): గ్రామాల అభివృద్ధ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, పోతిరెడ్డిపల్లి, పల్లెర్లలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. కొరటికల్‌లో శ్రీశంభులింగేశ్వర దేవాలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కొరటికల్ బిక్కేరు వాగు వద్ద నిర్మిస్తున్న చెక్‌డ్యామ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, ట్రాన్స్‌కో డీఈ దంతూరి మల్లిఖార్జున్, ఎంపీటీసీలు యాస కవిత, మిర్యాల వెంకటేశ్వర్లు, సోలిపురం మల్లారెడ్డి, బండ హంసమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, దేవాలయ కమిటి చైర్మన్ మురారిశెట్టి సురేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



ఆత్మకూరు(ఎం) : రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఓ వెంకటేశ్వర్‌రావు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో, లింగరాజుపల్లిలో ఎరువుల దుకాణాలను గురువారం ఆలేరు ఏడీఓ వెంకటేశ్వర్‌రావు తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ధరకే విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈఓ సరిత ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను గురువారం డీఏఓ అనురాధ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులును పరిశీలించారు. ఎరువులు, విత్తనాలను ధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. అనంతరం సర్వేల్, సంస్థాన్ నారాయణపురంలో ఆయిల్ ఫాం తోటలను, పత్తి చేలను పరిశీలించారు. ఆమె వెంట ఏఓ ఉమారాణి, ఏఈవోలు నవీన్, అరుణ, పరశురాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం తగదు

భువనగిరిటౌన్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ భువనగిరి బ్లాక్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం అన్నారు. గురువారం భువనగిరిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినందునే వల్లందాస్ ఆదినారాయణ పార్టీ సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం శివానంద్, మందడి లక్ష్మి నరసింహ రెడ్డి, ఎల్లంల జంగయ్య, నాగయ్య, కృష్ణ, చిన్నం శ్రీనివాస్, ఏడు మేకల మహేష్, బాలేశ్వర్ పాల్గొన్నారు.

టీడీపీని బలోపేతం చేస్తాం

చౌటుప్పల్ : రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. గురువారం మండలంలోని అల్లాపురం, పీపల్‌పహాడ్, దేవలమ్మనాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో ఊరూరా టీడీపీ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి, నాయకులు వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, పాశం రఘుపతి, యాట వెంకటేశం, పోలోజు గోవిందచారి, సుంకరి జంగయ్య, కోటేశ్వర్, గోగినేని కృష్ణ, సిలివేరు రాజు, పోలోజు ఉపేంద్రచారి, సుబ్బారావు, రాంరెడ్డి, లింగస్వామి, యాదయ్య, మహేష్ పాల్గొన్నారు.

రైతులు కూరగాయల సాగుపై దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త నరేష్

భువనగిరి రూరల్ : రైతులు కూరగాయల సాగుపై దృష్టిపెట్టాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సీహెచ్ నరేష్ అన్నారు. మండలంలోని గౌస్‌నగర్ రైతు వేదికలో ఏజీఐ గ్లాస్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం కూరగాయలు, పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ విద్యాలయం శాస్త్రవేత్త నారాయణరెడ్డి, ఉద్యానవన అధికారి సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, ఏజీఐ ప్రతినిధులు జోగిరెడ్డి, అమిత్, రాజేష్‌దాస్ పాల్గొన్నారు.

నీట్‌లో అక్రమాలపై విచారణ జరిపించాలి



భువనగిరిటౌన్ : ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : నీట్‌లో అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీట్ లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి, వారికి మళ్లీ రీ –ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు పక్కదారి పట్టించడమేనని ఆరోపించారు. నీట్‌పై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని సమాధానం చెప్పే బాధ్యత ప్రధాన మంత్రి మీద ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు ఏదునూరి మల్లేష్, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, ఓవల్ దాస్ అంజయ్య, భాగ్య, రాంబాబు, సాహి ద్, పాలడుగు రవి,రియాజ్, నితిన్ పాల్గొన్నారు.

వలిగొండ : నీట్ అక్రమాలపై విచారణ జరిపించాలని పలువురు సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని మల్లెపెల్లిలో మెయిన్ రోడ్డు వెంట ఉన్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాల్ రాజు, సిర్పంగి స్వామీ, తుర్కపెల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, గరుదాసు నర్సింహా, సత్తయ్య, స్వామి, లక్ష్మ య్య, కుమార్, శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదానం

భువనగిరి రూరల్ : పట్టణానికి చెందిన పాదరాజు వసంత వర్ధంతి సందర్భంగా గురువారం రాయగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలో ఆమె కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాదరాజు వెంకటేశ్వర్లు, పాదరాజు రాకేష్, సునీల్, నరేష్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శికి సన్మానం

భువనగిరి : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెరేషన్ కార్యదర్శిగా నియమితులైన బాలకృష్ణను గురువారం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి కార్యాలయంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ధనంజయనేయులు సన్మానించారు. అనంతరం వారు ఈ నెల 28న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణంలో జరిగే తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక పోటీలకు స్థలాన్ని పరిశీలించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందెల ఎల్లయ్య వల్దాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పరిశీలన

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామం నుంచి వెల్మినేడుకు వెళ్లే దారిలో ధర్మారెడ్డిపల్లి కాలువ వెంట ప్రమాదకరంగా ఉన్న కల్వర్టును గురువారం టీడీపీ నాయకులు పరిశీలించారు. ఆయనవెంట టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సింహ, గోశిక చక్రపాణి, పున్న వెంకటేశం, సాయని శేఖర్, గాదె జాని, గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, యాదయ్య, సత్తయ్య ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలానికి చెందిన 37మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంధుడు ముద్దం యాదయ్యకు రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , మాజీ సర్పంచ్ సుమిత్రసత్తయ్య,నల్ల నర్సింహ, యాట శంకరయ్య, బొమ్మని యాదయ్య, సుర్వి చిన్నరాములు, ముద్దం సాయిరాం, రాజేష్, బద్దం చేతన్, బీమగోని గణేష్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి జానా రెడ్డిని కలిసిన నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం మాజీ మంత్రి కె. జానారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, పిట్టల బాలరాజు, జలీల్, రమేష్ తదితరులు ఉన్నారు.

రామన్నపేట : మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం మాజీ మంత్రి కె.జానారెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీటీసీ ఎండీ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు గురువారం అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , ఆరోగ్య సిబ్బంది సునిత, అంగన్‌వాడీ టీచర్ దంతూరి భాగ్యమ్మ, సంధ్య, మంగమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో మెడ్‌సిటీ ఆస్పత్రి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ వీర య్య, శిఖ అరవింద్ గౌడ్ ,భవిత, దస్తగిరి, అక్షయ, బాబు గౌడ్, సురేష్, రఘు పాల్గొన్నారు.

నేడు పోచంపల్లి అర్బన్ బ్యాంకు ఎన్నికలు

- ముగిసిన ఎన్నికల ప్రచారం
- 9 డైరెక్టర్ల స్థానాలకు 27 మంది పోటీ

భూదాన్‌పోచంపల్లి : పది రోజులుగా హోరాహోరీగా సాగిన పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారం గురువారం ముగిసింది. తొమ్మిది డైరెక్టర్ల స్థానాలకు గాను శుక్రవారం ఎన్నికలు జరగనున్నాయి. చివరి రోజు చైర్మన్ అభ్యర్థులు తడక రమేశ్, కర్నాటి వెంకటబాలసుబ్రహ్మణ్యం, సూరెపల్లి రమేశ్ తమ ప్యానెల్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. అలాగే గోలి యా దగిరి, మాటూరి రామకృష్ణ, రావుల యాదగిరి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు.

6 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు

పోచంపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఎన్నిక జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్ గోలి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. 3 గంటల నుంచి ఓట్ల లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. 9 డైరెక్టర్ల స్థానాలకు గాను 27 మంది పోటీ పడుతున్నట్లు ఆయన తెలిపారు. ఒక ఎస్సీ స్థానానికి ఇద్దరు, రెండు మహిళా రిజర్వు స్థానాలకు ముగ్గురు, 6 జనరల్ స్థానాలకు 22 మంది మంది బరిలో ఉన్నారు. ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. బ్యాంకు పరిధిలో 2,301 ఓటర్లు ఉన్నారు. వీరికోసం 6 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారి తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో దగ్ధమయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిపల్లిలోని కాటమయ్య గుడి పక్కన నివాసముంటున్న మద్దెల ఇస్తారి ఇంటి వద్ద తన బంధువు వెంకటేష్ రెండు ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేశారు. బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు స్పెండర్ ప్లస్, టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనాలకు నిప్పు పెట్టారు. ఉదయం మద్దెల ఇస్తారి కుటుంబ సభ్యులు చూసేసరికి వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్ సీజ్



శ్రీ చైతన్య స్కూల్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

మోత్కూరు : ఎలాంటి అనుమతులు లేకుండా మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను గురువారం మండల విద్యాధికారి వి.శ్రీధర్ సీజ్ చేశారు. అనుమతులు లేకుండా అడ్మిషన్లు , ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట నోడల్ అధికారి టి.గోపాల్‌రెడ్డి ఉన్నారు.